బాల్య జీవితం

ఆదూరి సత్యవతీదేవి

పడమటి ఆకాశంలో సూర్యుడు దిగబడి వెలుగును మాత్రమే మిగిల్చాడు. మీగడ తరగల్లాంటి మేఘాలు అక్కడక్కడ నిలబడి ఆ చోద్యాన్ని చూస్తున్నాయి. చల్లబడ్డగాలి. చెట్ల ఆకుల మధ్యగా పరుగెత్తుతూ ఆడుకుంటూంది.

సన్నజాజి పందిర మీంచి కమ్మటి వాసనలు గుబాళిస్తుంటే డాబా మీద నిలబడి ఎదురుగా ఉన్న ఖాళీస్థలం వైపు ఆసక్తిగా చూస్తూంది వర్దని. అక్కడ చాలామంది పిల్లలు ఆడుకుంటున్నారు. సరిగ్గా తన వయస్సే వుంటుంది. ఆ పిల్ల 'దొంగ' కాబోలు కళ్ళకు నల్లటిగుడ్డ కట్టారు. మిగిలిన పిల్లలంతా "నన్ను ముట్టుకోకు నామాల కాకి" అంటూ ఒక్కొక్కరే ఆ అమ్మాయి దగ్గరగా వెళ్తున్నారు. తీరా ముట్టుకోబోయేసరికి మరో ప్రక్కనుంచి మరొకరు. పాపం ఎంతసేపైనా ఆ అమ్మాయికి ఎవరూ దొరకలేదు. అక్కడున్న పిల్లల్లో ఆ అమ్మాయి ఒక్కతే చిన్నది. ఎంత సేపటికీ ఎవరూ తనకు దొరక్కపోడంతో కళ్ళకున్న గంతలు విప్పేసుకుని "నే నాడను బాబూ" అంటూ బుంగమూతి పెట్టి ఓ గట్టు మీద కూర్చుండి పోయింది. మిగిలిన పిల్లలు వూరుకుంటేగా! ఎగతాళి చేయడం మొదలు పెట్టారు. ఆ అమ్మాయి పౌరుషంగా లేచి తనంతట తానే కళ్ళకు గంతలు కట్టుకుని ఒక్కక్షణంలో నలుమూలలకు పరుగెత్తి అందర్లోకి పెద్ద పిల్లను 'ఔట్' చేసింది.

ఆ అమ్మాయిని చూస్తే వర్దనికెంతో గర్వమనిపించింది.

'తనూ వాళ్ళతో పాటు ఆడితే?' అన్న ఆలోచన రాగానే మనసులో దిగులు ఆవరించింది.

"అటువంటి వాళ్ళతో నువ్వు ఆడకూడదమ్మా" అంటుంది అమ్మ. వాళ్ళు తక్కువ కులస్తులట - అసలు కులమంటే ఏమిటో అడిగితే అర్థం మాత్రం చెప్పదు - తనకు తెలిసిందొక్కటే - వాళ్ళు తనలా నీటుగా వుండరు. శుభ్రమైన బట్టలు వేసుకోరు. తల దువ్వుకోరు-కాళ్ళకి జోళ్ళు వేసుకోరు-బళ్ళోకి వెళ్ళరు-తనకు కనిపిస్తున్న తేడాలు మాత్రం యివే.

అయితే మాత్రం? వాళ్ళతో పాటు ఆడుకుంటేనేం?

చచ్చినా అమ్మ వెళ్ళనివ్వదు.

'వెళితే చంపుతా' అంటుంది.

ఎంతసేపూ రబ్బరుబొమ్మలూ-లక్క పిడతలూ-ఇంతే!

వర్ధనిదృష్టి పక్కింటి మేడముందు ఆగిన కారు మీద పడింది.

ఆ మేడలో వుండే రబ్బరు బొమ్మల్లాంటి యిద్దరు పిల్లలూ చెంగుచెంగున దూకుతూ కారు దగ్గరకు వచ్చారు.

వాళ్ళతో ఆడుకోమంటుంది అమ్మ.

ఒక రోజు తను వెళితే అదోలా చూశారు తన వంకా తన బట్టలవంకా. వాళ్ళవి ఖరీదైన బట్టలు. పైగా అబ్బాయిల్లా పాంట్లూ చొక్కాలూ వేసుకున్నారు. వాళ్ళముందు వాయిల్ గౌను వేసుకున్న తను, వాళ్ళకి తక్కువకులం దానిలా అన్పించింది.

తక్కువకులమంటే డబ్బు లేకపోడమా ? అర్థం కాలేదు తనకు. వెనుదిరిగి వచ్చేసింది. అంతే. అప్పట్నించీ మరి వెళ్ళలేదు.

వాళ్లు రోజూ ఎక్కడికో అక్కడికి షికారు వెళ్తారు. లేదా యింటి ముందు గడ్డి జాగాలో రింగ్ టెన్నిస్ ఆడతారు.

తనకి షికార్లూ లేవు - ఇంటి ముందు జాగానూ లేదు. రింగ్ టెన్నిసూ లేదు. అసలు ఆడుకుందికి తనకు, అక్క, అన్న, తమ్ముడు, చెల్లీ ఎవరూ లేరు. తనొక్కతే !

సీసా పాలు తెచ్చే క్రిష్ణుడికి కూడా ఒక తమ్ముడున్నాడు. సాయంత్రం యిద్దరూ చెట్టాపట్టా లేసుకుని వచ్చి పాలు తెస్తారు.

అందర్లా ఆడుకునేరాత తనకి లేదేమో మరి !

అప్పుడే చీకటి పడిపోయింది. ఆడుకునే పిల్లల్లో కొందరు యిళ్ళకు పోయారు గావును మిగిలిన కొద్దిమందీ సీతారామస్వామి కోవిల అరుగు మీద కూర్చుని కథలో, కబుర్లో చెప్పుకుంటున్నారు. బుర్రుమని శబ్దం చేసుకుంటూ బయల్దేరిన పక్కింటి వారి కారు వంక చూస్తూ అలానే వుండిపోయింది వర్ధని.

*

ఎంత సేపట్నించి చూస్తోందో —

కాళ్ళు లాగుతున్నాయిగాని తను ఎక్కే బస్సు మాత్రం వచ్చే జాడ కన్పించలేదు. ఎన్నో బస్సులు వస్తున్నాయి. వెళ్తున్నాయి. ఎక్కే జనం ఎక్కుతున్నారు - దిగే జనం దిగుతున్నారు. సాయంకాలమయ్యేసరికి యీ జన సందోహం ఎక్కడ్నించి వస్తుందో ? ఆఫీసు నుండి యింటికి వెళ్ళాలంటే రోజూ కనీసం ముప్పావు గంటైనా బస్సు కోసం నిరీక్షించాలి.

ఈ నిరీక్షణ జీవితంలో కూడ అలవాటై పోయింది తనకు — నిట్టూర్చింది వర్ధని —

మొన్న చూసి వెళ్ళిన పెళ్ళివారి ఉత్తరం కోసం నాన్న నిరీక్షిస్తూనే వున్నాడు. ఈ రోజన్నా వచ్చిందో లేదో ! నిన్న రాత్రి మరో సంబంధం గురించి చెబుతోంది అమ్మ. తల్చుకుంటే ఆశ్చర్యమేస్తుంది. ఎందరు పెళ్లికొడుకులు చూశారు తనని ! ఎన్ని ప్రశ్నలు !

ఒక్క సంబంధమూ ఖాయపడలేదు — తను నచ్చిందిట చాలామందికి. మిగతావే నచ్చలేదు గావును. తనను చూసిన వాళ్ళలో చాలమందికి పెళ్ళిళ్ళయిపోయాయి-పిల్లల్తో కన్పిస్తూంటారు అప్పుడప్పుడు.

"దానికారాత వుందో లేదో" అంటుంది అమ్మ.

నిజమే మరి - వోణీలు వేసిన మర్నాట్నించీ అమ్మ చెబుతూనే వుంది.

"మన కుటుంబాల్లోకి లక్ష్మీదేవి ఎలానూ రాదు. ఆ వచ్చే సరస్వతీదేవినన్నా రానిద్దు" అంటూ తనకు డిగ్రీ చెప్పించడానికే సిద్ధపడ్డాడు నాన్న —

కాలేజీలో చదివినందుకు నిజంగా గర్వమే అన్పించింది తనకు.

తెలివి తేటలున్నా చదివే స్తోమత లేకే తాలూకాఫీసులో గుమస్తాగా మిగిలిపోయాడు నాన్న !

డిగ్రీ పూర్తయిన దగ్గర నుండీ అమ్మ పెళ్ళికొడుకుల వేటలోనూ నాన్న ఉద్యోగం వేటలోనూ పడ్డారు. తను లోకాన్ని తెల్సుకున్నదప్పుడే. వేట పూర్తవలేదు - వయసు మాత్రం అటు పెళ్ళికే,

[లోకజ్ఞానం : సమాధానాలు]

1. జీలం, చీనాబ్, రావి, బీస్, సట్లెజ్ - ఈ అయిదు నదులు సింధునది ఉపనదులు.
2. ఆంధ్రప్రదేశ్.
3. దక్షిణ చీనా సముద్రము. లేక సౌత్ చైనా సీ (South China Sea) విస్తీర్ణం : 1,148,500 చదరపు మైళ్ళు. హిందూమహాసముద్రానికీ చైనాకి దక్షిణంలో వున్న దక్షిణపసిఫిక్‌కి మధ్య వున్న మలయన్ సముద్రం విస్తీర్ణం 3,144,000 చదరపుమైళ్ళు. కాని అంతర్జాతీయ హైడ్రోగ్రాఫిక్ బ్యూరోవారు ఈ సముద్రాన్ని గుర్తింపకపోవడం వల్ల దక్షిణ చీనా సముద్రం అతి పెద్ద సముద్రంగా పరిగణింపబడుతోంది.
4. నూరుకోట్లు. మిలియర్డ్ అంటే వెయ్యి మిలియన్లు అని అర్థం.
5. తొడ ఎముక. దీనినే ఫెముర్ (Femur) అని కూడా అంటారు. మానవదేహంలోని 206 ఎముకలలో తొడ ఎముక అత్యంత పొడవైనది. మనిషిపొడవులో యిది 27½ శాతం వుంటుంది.
6. మాక్ మహన్ లైను (The Mc Mahon Line).
7. మన దేశపు తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ.
8. 24. అశోకచక్రం ముదురు నీలం, తెలుపు రంగులలో మన జాతీయపతాకాన్ని అలంకరించి వున్నది. క్రీస్తు పూర్వము 273 - 232 మధ్య పాలించిన అశోకచక్రవర్తి తన ధార్మిక పరిపాలనకి చిహ్నంగా వుపయోగించిన ధర్మచక్రం యిది.
9. ఎక్స్‌పో '70. జపానులోని ఒసాకానగరంలో మార్చినెలనుండి సెప్టెంబరు 13, 1970 వరకు జరిగిన అంతర్జాతీయ వస్తుప్రదర్శనశాల- ఈ ఎక్స్‌పో 70. ఈ ప్రదర్శన తిలకించడానికి జపానులోని వారే కాక వివిధ దేశాలనుండి 65,000,000 (6 కోట్ల 50 లక్షలు) మంది వచ్చారు. ఈ ప్రదర్శనవల్ల మూడు కోట్ల డాలర్లు (అంటే దాదాపు 26 కోట్ల రూపాయల పైచిలుకు) లాభాలు వచ్చినట్లు అంచనా వేయబడుతోంది.
10. భారతదేశంలో. బాడ్మింటన్ ఆట మన దేశంలోనే ప్రారంభమయింది. అయితే ఈ ఆటని అప్పట్లో 'పూనా' (Poona) అనే పేరుతో వ్యవహరించేవారు. ఆ తరువాత 1860 ప్రాంతాలలో గ్లూసెస్టర్‌షైరు (ఇంగ్లండు)లోని బాడ్మింటన్‌హాల్ ప్రాంతంలో ఈ ఆటకి మెరుగులు దిద్దబడి అభివృద్ధి చెందడంతో బాడ్మింటన్ అనే పేరు వచ్చింది.

యిటు వుద్యోగానికి పనికిరానిదయింది.

చివరికి తనే సంపాదించుకుంది ఓ షిప్పింగ్ కంపెనీలో రిసెప్షనిస్ట్ ఉద్యోగం.

బతుక్కో దారి కన్పించిందని సంతోషించింది తను.

చదివించిన చదువు వృథా పోలేదన్నాడు నాన్న.

"ఎందుకొచ్చిన చదువులా వుద్యోగాలూ - ఆడపిల్లకి పెళ్ళి కానపుడు" అంటుంది అమ్మ.

నిజంగా అమ్మ అన్నట్లు తనకా 'గీత' లేదేమో!

లేకపోతే ఏమిటి?

తను అనాగరికురాలూ, అనాకారీ కాదే!

కంపెనీలో అందరూ తనవంకే చూస్తారు! —

అలా చూసే వాళ్ళలో పెళ్ళికానివాళ్ళెందరో వున్నారు.

వాళ్ళలో ఒక్కరికీ తను నచ్చలేదా? నచ్చిందనే వాళ్ళ చూపులు చెబుతాయి - మరి పెళ్ళెందుకు చేసుకుంటామనరు? పెళ్ళనేసరికి పెద్దవాళ్ళూ, వాళ్ళ ఆశలూ, కట్నాలూ, ఆచారాలూ - యివన్నీ వస్తాయి కాబోలు!

చదువుకున్నవాళ్ళూ అంతే - చదువుకోనివాళ్ళూ అంతే-ఏమైనాసరే వాటితో ప్రమేయం లేకుండా కేవలం 'తను' కావల్సినవాళ్ళనే చేసుకుంటుంది తను.

సీతమ్మధార వెళ్ళే బస్సు రావడంతో ఆలోచనల్లోంచి సర్దుకుని ముందుకొచ్చింది వర్ధని-అప్పటికే జనం ఫుట్‌బోర్డుమీద వేలాడుతున్నారు.

స్టాపులో ఆగకుండానే వెళ్ళిపోయింది బస్సు.

నిట్టూర్పు విడిచి మళ్ళీ జరిగి నిల్చుంది వర్ధని.

కాస్త చీకటి పడిందేమో బజారంతా దీపాలతో అందంగా మారింది. రోడ్డు మీద ఎన్నో జంటలు!

ప్రతి జంటనీ పరీక్షగా చూస్తోంది - అందులో చాలమంది తనకంటే చిన్నవారే-సరదాగా, సంతోషంగా భర్త ప్రక్కన నడుస్తూ, చక్కగా నవ్వుకుంటూ మరీ వెళుతున్నారు.

వర్ధని దృష్టి అకస్మాత్తుగా ఒక యిల్లాలిపై పడింది.

ఆవిడకు ఖచ్చితంగా తన వయసే వుంటుంది. కడుపుతో వున్నట్టుంది.

భర్త చెయ్యి పట్టుకుని నడుస్తోంది. అటువంటి స్త్రీని చూస్తే అదోలా అన్పిస్తుంది తనకు.

ఆ అనుభూతి ఎలా వుంటుందో?

కొత్తరుచులు; కోరికలు పుడతాయట-అటువంటి స్థితిలో భర్తకూడ అపురూపంగా చూసుకుంటాడట.

కడుపులో చక్కిలి గింతలు పుడతాయట.

ఆ ఆనందం అనుభవించాల్సిందే నేమో!

కొత్త జంట మధ్య కోరికల పంట.

ఆ తర్వాత బోసినవ్వులు. ఆటలు, పాలుపట్టడం, నీళ్ళుపోయడం, పొదరద్ది బట్టలు వేయడం. ఆ అనుభూతుల కోసమన్నా పెళ్ళికావాలనిపిస్తుంది.

మరి ఆ రాత వుందో లేదో తనకు?

*

తనకారాత లేదేమో మరి?

పెళ్ళయి మూడేళ్ళయింది.

రెండో పెళ్ళివాడయితే మాత్రం మళ్ళీ ఎందరికి పిల్లలు కలగటం లేదు?

ఆఫీసరుహోదా, డబ్బూ, పలుకుబడీ వీటిగురించి కాదు తను పెళ్ళిచేసుకున్నది - అది లోకందృష్టి.

రెండో పెళ్ళని తెల్సినా, ఎదిగిన పిల్లలున్నారన్నా సిద్ధపడింది — ఎందుకని?

యే కొద్ది అనుభూతులు మిగిలినా చాలునని కాదూ?

కానీ....కానీ....

"మనకిక పిల్లలు పుట్టరా" అని ఆయన నడగాలంటే అభిమానం అడ్డొస్తుంది.

"ఏది దాచినా ఈ విషయం దాస్తారా?" అన్పిస్తుంది వెంటనే.

ఆయనలో లోపం లేదనటానికి రుజువుంది.

మరి తనలో వుందా ఆ లోపం?

ఏమో....ఏమో!

తన కోరిక ఎప్పటికన్నా తీరేదేనా? ఏమో!

ఎదురు చూద్దాం; ఆశించడం; చివరికి పొందడమో పొందకపోడమో....

అదే మరి జీవితం!

జోసఫ్ బార్డర్స్, మోనికా అనే దంపతులు అమెరికాలోని కన్సాస్‌లో నివసిస్తున్నారు. వాళ్ళిద్దరూ ఇటీవల విడాకులు పుచ్చుకున్నారు. ఆస్తిపాస్తుల పంపకం విషయంలో వారికి ఎలాంటి గొడవా రాలేదు గానీ, తమ పెంపుడు పిల్లి పెంపకం విషయంలో మాత్రం మాటా మాటా వచ్చింది. దాంతో కోర్టుకి ఎక్కారు. హచిన్‌సన్ నగరపు న్యాయాధికారి మొదట ఇచ్చిన తీర్పులో 'పిల్లిని పోషించగల శక్తి సంపాదనా పరుడైన జోసఫ్‌కే వుంది కాబట్టి పిల్లి అతనికే చెందుతుందని' అన్నాడు.

కాని మోనికా 'తన భర్త (?) పగలంతా ఉద్యోగంలో వుంటాడు కాబట్టి ఇంట్లో పిల్లిని చూసుకునేందుకు ఎవరూ వుండరు కాబట్టి ఆ పిల్లి తనకే చెందాలని' అర్జీ పెట్టుకుంది.

దాంతో ఆ న్యాయాధికారి 'ఔనౌను' అన్నాడు. కాని జోసఫ్ ఊరుకుంటాడా—

అతను మరో అర్జీ పెట్టుకున్నాడు. 'ఆ పిల్లిని చూడలేకపోతే తనుండలేనని.'

రిచర్డ్‌రోన్ అనే న్యాయాధికారి కలగజేసుకుని ఆ భార్యాభర్తల వివాదాన్ని పరిష్కరించాడు. ఆయన తీర్పు ప్రకారం 'పిల్లి మోనికా రక్షణలో వుంటుంది. జోసఫ్ కావలసినప్పుడల్లా వచ్చి ఆ పిల్లిని చూసి వెడుతూ వుండవచ్చు.'